మహా సిటీ

World Digital News Portal For NRI Telugus

# నమస్తే NRI.నెట్

ఏప్రిల్, 2023 సంపుటి 12 , సంచిక 11

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - Malaysia - Australia..etc




తానా మహాసభల వెబ్ సైట్ ప్రారంభం



తెలంగాణలో ప్రధాని మోదీ...3వ పేజీలో...




మిడ్ అట్లాంటిక్ లో తానా మహిళా దినోత్సవ వేడుకలు 6వ పేజీలో...



వర్జీనియాలో ఘనంగా ఆటా మహిళా దినోత్సవ వేడుకలు 11వ పేజీలో...



మస్కట్‌లో సీతారాముల కళ్యాణం 10వ పేజీలో...



సంబరాల లక్ష్యాలను వివరించిన నాట్స్ నాయకత్వం 12వ పేజీలో...



వరుస సినిమాలతో పవన్ కళ్యాణ్ బిజీ 13వ పేజీలో...


SUNRISE
Infra Properties Pvt. Ltd.
Building The Future
TS RERA
A02400002556
Offer Price
13999/-
Per Sq. Yds
hmda
Growing Global
LP. NO : 000049/LO/Plg/HMDA/2021
Sunrise's
Landmark City
OPP MEGA CITY (5000 ACRES)
HMDA Approved Residential Villa Plots @ Subhanpur, Maheshwaram.
Premium Villa Plots @ Peddapur, Sangareddy.
RRR
Golden Nature's Avenue
DTCP Layout
Offer Price
19999/-
Per Sq. Yds
Sunrise's
Nature
Golden Highway
@ Shadnagar.
DTCP Approved Layout
TLP NO.246/2022/H
Offer Price
Rs. 17999/-
Per Sq Yard
Sunrise's
Nature
Farms
Farm Villa Plots @ Shadnagar
Offer Price
Rs. 6666/-
Per Sq Yard
Contact: 90598 94912

# తెలంగాణలో ప్రధాని మోదీ...కుటుంబ పాలనపై ధ్వజం



తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు జాతికి అంకితం చేశారు. అనంతరం ప్రసంగిస్తూ తెలంగాణలో కుటుంబ పాలనపై ధ్వజమెత్తారు. అవినీతి, కుటుంబ పాలన రెండూ వేర్వేరు కాదని, బంధుప్రీతి ఉన్నప్పుడు అవినీతి వృద్ధి చెందడం మొదలవుతుందని, దీని నుంచి విముక్తి కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కుటుంబ, వంశవాద పార్టీలు అన్నింటినీ తమ నియంత్రణలోనే ఉంచుకుని, నడిపించాలని అనుకుంటున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేక కేంద్ర ప్రాజెక్టుల పనుల్లో జాప్యం జరుగుతోందని.. దీనితో తెలంగాణ ప్రజలే నష్టపోతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దంటూ, ఎక్కడా నేరుగా బీఆర్ఎస్ సర్కార్, సీఎం కేసీఆర్ పేర్లను ప్రస్తావించకుండా పరోక్షంగా ఘాటు విమర్శలు చేశారు.

“దేశం కొందరి తృప్తి (తుష్టికరణ్) నుంచి అందరి సంతృప్తి (సంతుష్టికరణ్) వైపు మళ్లినప్పుడే నిజమైన సామాజిక న్యాయం పుడుతుంది. తెలంగాణ సహా యావత్ దేశం అందరి అభివృద్ధి బాటలో నడవాలి. ఆజాదీకా అమృత్‌కాల్‌లో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి తెలంగాణ త్వరితగతిన అభివృద్ధి చెందడం చాలా ముఖ్యం. కుటుంబ పాలన, బంధుప్రీతి ఉన్నప్పుడు అవినీతి వృద్ధి చెందడం మొదలవుతుంది. తండ్రి, కొడుకు, కూతురు అధికారంలో ఉంటారు. ప్రతి ప్రాజెక్టు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిలో వారికి కుటుంబ స్వార్థమే ధ్యేయం. అన్నీ తమ నియంత్రణలోనే ఉంచుకోవాలని భావిస్తుంటారు. ఎవరైనా వారి నియంత్రణను సవాలు చేసినప్పుడు తీవ్రంగా ద్వేషిస్తారు. ఇలాంటి అక్రమాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలా వద్దా? మేం చేస్తున్న అవినీతి వ్యతిరేక పోరాటానికి తెలంగాణ ప్రజలు సహకరించాలి. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో వచ్చే 25 ఏళ్లకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఉమ్మడిగా తెలంగాణ వికాసాన్ని పరిపూర్ణం చేద్దామని ప్రధాని కోరారు. 2014లో కేంద్ర ప్రభుత్వం వారసత్వ రాజకీయ సంకెళ్ల నుంచి విముక్తి పొందిన ఫలితాన్ని దేశం కళ్లెదుట కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సాధిస్తున్న పురోగతిని చూసి కొంత మంది చాలా ఆందోళన చెందుతున్నారు. బంధుప్రీతి, అవినీతిని పెంచిపోషిస్తున్న వారికి ప్రతి ప్రాజెక్టులోనూ తమ కుటుంబ ప్రయోజనాలే ప్రధానమన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలి.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని పెంచే అవకాశం నాకు వచ్చినందుకు ప్రజలకు కతజ్ఞతలు చెప్తున్నాను. రైల్వేలు, రోడ్డు కనెక్టివిటీ, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి రూ.11,300 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను చేపట్టాం. భక్తి, విశ్వాసం, ఆధునికత, టెక్నాలజీ, పర్యాటకాన్ని అనుసంధానిస్తూ భాగ్యలక్ష్మి దేవాలయ నగరం (హైదరాబాద్)ను వెంకటేశ్వరస్వామి కొలువైన తిరుపతితో కలిపే వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించామని చెప్పారు.

గత తొమ్మిదేళ్లలో 70 కిలోమీటర్ల మేర మెట్రోరైలు నిర్మించుకున్నాం., ఎంఎంటీఎస్ విస్తరణతో అభివృద్ధి వైపు అడుగులు వేశాం. కొత్త ఎంఎంటీఎస్ సర్వీసులతో హైదరాబాద్, సికింద్రాబాద్, సమీప జిల్లాల్లోని లక్షలమంది పౌరులకు ప్రయోజనం చేకూర్చడంతోపాటు కొత్త వ్యాపార కేంద్రాలు, పెట్టుబడులకు ఊతమిచ్చేలా తెలంగాణకు రూ.600 కోట్లు కేటాయించామని చెప్పారు. కరోనా మహమ్మారి, రెండు దేశాల యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అనూహ్యంగా క్షీణించాయి. అయినా ఆధునిక మౌలిక సదుపాయాల కోసం రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టిన కొన్నిదేశాల్లో భారతదేశం ఒకటి. ఈసారి బడ్జెట్‌లో ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఏకంగా రూ.10 లక్షల కోట్లు కేటాయించామని తెలిపారు.

తెలంగాణలో పరిశ్రమలు, వ్యవసాయం రెండింటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. నేడు శంకుస్థాపన చేసిన/ప్రారంభించిన ప్రాజెక్టులు సులభ ప్రయాణం (ఈజ్ ఆఫ్ ట్రావెల్), సులభ జీవనం (ఈజ్ ఆఫ్ లివింగ్), సులభ వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను పెంచుతాయి. ఇప్పటికే రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామని చెప్పారు.

# రైల్వేబడ్జెట్‌లో తెలంగాణకు రూ.4,400 కోట్లు

తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఈసారి రైల్వేబడ్జెట్‌లో రూ.4,400 కోట్లు కేటాయించామని రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ప్రపంచ స్థాయి స్టేషన్‌గా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ, ఏపీలకు రెండు వందే భారత్ రైళ్లను అందించామని చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో అశ్వనీ వైష్ణవ్ మాట్లాడారు. 'సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్'పేరుతో ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైల్వేల అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. శ్రీవెంకటేశ్వర స్వామి సులభతర దర్శనం కోసమే వందేభారత్ రైలును ప్రారంభించినట్లు చెప్పారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే ప్రధాని మోదీ ఆలోచన అని.. మంచి మౌలిక వసతులు కల్పించేందుకే మోదీ హైదరాబాద్‌కు వచ్చారని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా భారీ ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయని చెప్పారు. తెలంగాణలోని 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేశామన్నారు. ఇప్పటివరకు దేశంలో 14 వందే భారత్ రైళ్లను ప్రారంభించామని, అందులో రెండింటిని తెలంగాణకు ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారని పేర్కొన్నారు. రూ.714 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తుండటం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొంతకాలం ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ ఆగిపోయిందని.. బీజేపీ ఎంపీలు వెళ్లి ప్రధానికి విజ్ఞప్తి చేయగా.. కేంద్రం చొరవ తీసుకుని మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్‌ను, 13 కొత్త ఎంఎంటీఎస్ రైళ్లను ప్రారంభిస్తోందని చెప్పారు. తెలంగాణను అన్నిరకాలుగా ఆదుకుంటున్న ప్రధాని మోదీని రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.



# బిఆర్ఎస్ వేడుకలకు సర్వం సిద్ధం



ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో ముందు, తర్వాత నిర్వహించే కార్యక్రమాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారకరామారావు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి పెద్ద ఎత్తున నిర్వహించాలని దానికితోడు, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాలకు పార్టీ శ్రేణుల్లో మంచి స్పందన వస్తుండటంతో ఈ ఉత్సాహాన్ని కొనసాగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఆవిర్భావం సందర్భంగా ఊరూరా పండుగలా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని స్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొనేలా చూడాలని నిర్ణయించింది.

ఈ నెల 25వ తేదీన పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జుల అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సభలు నిర్వహించుకోవాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు ఈ సమావేశాల నిర్వహణను సమన్వయం చేస్తారని, కనీసం 2.5 వేల నుంచి 3 వేల మంది వరకు సభలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో అదే రోజున ఉదయం పార్టీ జెండాలను ఎగరవేసి.. పండుగలా జరుపుకోవాలని, ఆ తర్వాత నియోజకవర్గ సమావేశాలకు రావాలని నేతలకు సూచించారు. రోజంతా జరిగే పార్టీ నియోజకవర్గ ప్రతినిధుల సభలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ తరఫున చేపట్టిన కార్యక్రమాలన్నింటిపై విస్తృతంగా చర్చించనున్నట్టు తెలిపారు. ప్రతినిధుల సభకు నియోజకవర్గ పరిధిలోని గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు అన్నిస్థాయిల ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ల చైర్పర్సన్లు హాజరుకావాలని చెప్పారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడకలను నిర్వహించనున్నట్టు కేటీఆర్ తెలిపారు. అదేరోజున పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన పార్టీ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని.. సుమారు 300 మంది పార్టీ జనరల్ బాడీ ప్రతినిధులు అందులో పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో పలు రాజకీయ తీర్మానాలను ప్రవేశపెడతారని.. వాటిపై విస్తృతంగా చర్చించి, ఆమోదిస్తారని వెల్లడించారు. తెలంగాణవ్యాప్తంగా ఈ నెలాఖరులో వరి కోతలు ఉండటం, ఎండల తీవ్రత దృష్ట్యా.. పార్టీ ఆవిర్భావ దినం సందర్భంగా నిర్వహించే బహిరంగసభ, ప్రతినిధుల సభను వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. వీటిని కలిపి అక్టోబర్ 10న వరంగల్‌లో మహాసభ నిర్వహిస్తామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణను పార్టీ అధినేత కేసీఆర్ అభినందించారని కేటీఆర్ తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనాలను మే నెలాఖరు దాకా కొనసాగించాలని కేసీఆర్ సూచించారని.. ఈ మేరకు చర్యలు చేపడుతున్నామని వివరించారు.

# భట్టి విక్రమార్క పాదయాత్ర కాంగ్రెస్‌కు కలిసివచ్చేనా?



తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి అగ్రనాయకులు నిర్వహిస్తున్న పాదయాత్రలు విజయవంతమవుతాయన్న ఆశతో కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. ఓవైపు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మరోవైపు కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క పాదయాత్రలను ముమ్మరం చేశారు. ఎవరికివారుగా వారు చేస్తున్న యాత్రలు కాంగ్రెస్‌లో జోష్ నింపుతున్నాయని అంటున్నారు. మరోవైపు భట్టి విక్రమార్క ఉత్తర తెలంగాణపై ఫోకస పెట్టారు. వచ్చే ఎన్నికల్లో మెరుగైన స్థానాలు దక్కించుకోవాలనే పట్టుదలతో ఆయనతోపాటు ఆ పార్టీ నేతలు ఇప్పటి నుంచే ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగానే ' పీపుల్స్ మార్చ్ ' పేరుతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. పాదయాత్రకు మద్దతుగా ఈ నెల 14న మంచిర్యాల జిల్లాలో దాదాపుగా లక్ష మందితో భారీ బహిరంగ సభను నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు ఏఐసీసీ అగ్రనేతలు, రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలు కూడా హాజరుకానున్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయడం వల్ల పార్టీ కేడర్‌లో మరింత జోష్ వస్తుందనే అభిప్రాయంతో కాంగ్రెస్ నేతలున్నారు. మొదటి సభ విజయవంతమైతే దాని ప్రభావం వచ్చే ఎన్నికల వరకు ఉంటుందనే భావనలో ఆ పార్టీ నాయకులున్నారు. దక్షిణ తెలంగాణ కంటే.. ఉత్తర తెలంగాణలో పార్టీ కాస్త బలహీనంగా ఉందని, భారీ సభలను ఏర్పాటు చేయవడం వల్ల కేడర్‌లో జోష్ పెరగడంతో పార్టీ పుంజుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. పాదయాత్రలో భాగంగా ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులు, సమస్యలను బహిరంగ లేఖల ద్వారా ప్రభుత్వం దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లుతున్నారు. ఆదివాసీ గిరిజన ప్రజలతో మమేకమై.. వారి సమస్యలను ఓపిగా వింటున్నారు. ప్రధానంగా పోడు భూములు, దళిత, గిరిజనులకు ప్రభుత్వం ఇస్తామన్న 3 ఎకరాల భూ పంపిణీ, నిరుద్యోగ సమస్య, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్య, వైద్యం, రైతు రుణమాఫీతో పాటు సింగరేణి ప్రయివేటీకరణ అంశంపై ఎక్కువగా దృష్టి సారించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పోడు భూములను సమస్య పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ఆదివాసి గిరిజనులను కాంగ్రెస్ వైపు తిప్పుకునేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇస్తూనే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన సబ్‌ప్లాన్ చట్టాన్ని పూర్తిగా అమలు చేస్తామని, మహిళా సాధికారత కోసం కూడా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటామని ప్రజలకు వివరిస్తున్నారు. కాగా, మార్చి 16న ఉమ్మడి అదిలాబాద్‌లోని బోథ్ నియోజక వర్గం ఇచ్చొడ మండంలోని పిప్పిరి గ్రామం నుంచి భట్టి విక్రమార్క పాదయాత్రను మొదలు పెట్టిన విషయం తెలిసిందే.

తెలంగాణకు మల్లికార్జున ఖర్గె రాక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 14న తెలంగాణకు రానున్నారు. మంచిర్యాలలో చేపట్టబోయే నిరసన దీక్షల్లో ఖర్గే పాల్గొననున్నారు. ఈ నిరసన దీక్షల్లో ఏఐసీసీ చీఫ్‌తోపాటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క ఇతర ముఖ్యనేతలు పాల్గొనను న్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా టీకాంగ్రెస్ నిరసన దీక్ష చేపట్టనుంది. కాగా రాహుల్‌పై అనర్హత వేటుకు నిరసనగా దేశంలోని ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చేందుకు వ్యూహాత్మక ప్రయత్నాలు చేస్తున్నారు ఖర్గే. అదానీ వ్యవహారంపై పార్లమెంటు లోపలా, బయటా సమర్థవంతంగా పోరాడుతున్నారు. ఇక ఖర్గే సొంత రాష్ట్రమైన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్‌కు అగ్ని పరీక్షగా మారాయి. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఇటీవలి కొన్ని సర్వేలు తేల్చి చెప్పడంతో కాంగ్రెస్ జాతీయ నేతల్లో ఉత్సాహం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిష్ఠ పెరిగే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.



# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు ముమ్మరం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఈ విమానాశ్రయ నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి సేకరించిన భూములను మంత్రి అమర్‌నాథ్ సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని, ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో, అంతకుముందు సన్‌రే రీసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు. శంకుస్థాపన, ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా భావిస్తోందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ స్వప్నం నెరవేరే రోజు ఆసన్నమయ్యిందని అన్నారు. శంకుస్థాపన జరిపేందుకు అవసరమైన అన్ని రకాల లాంఛనాలను పూర్తి చేశామని చెప్పారు. సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ ఎయిర్‌పోర్టుకు, ఇప్పటికే దాదాపు 2,195 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని, మిగిలిన కొద్దిపాటి భూ సేకరణ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. శంకుస్థాపన అనంతరం 24 నుంచి 30 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందని ప్రకటించారు.

# జనసేన - వైసిపి స్టిక్కర్ వార్




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పాలన, సంక్షేమ పథకాల అమలు తీరును జనంలోకి తీసుకెళుతున్న వైసీపీ ఇంటింటికీ వెళ్లి "మా నమ్మకం నువ్వే జగన్ " నినాదంతో కూడిన స్టిక్కర్లను అంటిస్తోంది. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అమల్లోకి వచ్చిన పథకాలను, అభివృద్ధిని జనాలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు వైసీపీ నేతలు. జనసేన ఇప్పుడిదే అంశంలో పోటీ కార్యక్రమం చేపట్టింది. వైసీపీ నాయకులనే ఫాలో అవుతున్న జనసేన నాయకులు వాళ్ల స్టిక్కర్లు వేసిన చోట జనసేన స్టిక్కర్లను అంటిస్తున్నారు. మాకు నమ్మకం లేదు జగన్, మా నమ్మకం పవన్ అనే నినాదాలతో ఉన్న స్టిక్కర్లను ప్రతీ ఇంటి గోడకు అతికిస్తున్నారు. ఇప్పుడీ రెండు పార్టీల తీరు రాజకీయంగా దుమారం రేపుతోంది. అభివృద్ధి, సంక్షేమం విషయంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలిచిందని వైసీపీ చెబుతుంటే, నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చలేదంటూ జనసేన గళమెత్తుతున్నది.. జగన్ పై నమ్మకం ఉందా అంటూ.. కనిపించినవారినల్లా జనసేన ప్రశ్నిస్తోంది.

# పండుగలాగా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, సమన్వయకర్తలు, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు కలసికట్టుగా ఇంటింటికీ వెళ్తున్నారు. జగనన్న ప్రతినిధులుగా వచ్చిన వీరందరినీ.. తమ ఇంటికి బంధువులొచ్చినంత సంబరంగా ప్రజలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నారు. తమ ఇళ్ల వద్దకు ఎప్పుడొస్తారా అని ఎదురు చూస్తున్నారు. కొన్ని ఊళ్లలో మేళ?తాళాలతో ఎదురేగి ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మ?రథం పడుతున్నారు. ఎమ్మెల్యే వద్దకు ప్రజలు వెళ్లడం మామూలే.. అందుకు విరుద్ధంగా ప్రజల వద్దకే ఎమ్మెల్యే రావడం అంటే అది కేవలం ఒక్క జగనన్న వల్లే సాధ్యమైంది' అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఏ మేరకు లబ్ధి కలిగిందో ప్రజలే ఆనందంగా నేతలకు వివరిస్తుండటం ఊరూరా ప్రత్యక్షంగా కనిపిస్తోంది. సీఎం వైఎస్ జగన్ పలు విధాలా తమను ఆదుకుంటున్నారని, ఇలా ఆదుకుంటుండటం కొంత మంది పెత్తందారులకు గిట్టడం లేదని అక్కచెల్లెమ్మలు నేతల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, రైతుల బాగు కోసం సీఎం జగన్ తీసుకున్నన్ని చర్యలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ సీఎం కూడా తీసుకోలేదు. ఈ నాలుగేళ్లలో చేపట్టిన సంస్కరణలు ఆషామాషీ కాదు. వీటి ఫలితాలు ఎంతటి సంచలనాలు సృష్టిస్తాయో ముందు ముందు తెలుస్తుంది.

# కిరణ్‌కుమార్ రెడ్డి రాక బిజెపికి లాభిస్తుందా?



భారతీయ జనతా పార్టీలో చేరిన వెంటనే మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి దూకుడు పెంచారు. సుదీర్ఘ రాజకీయ విరామం తర్వాత కాషాయ తీర్థం పుచ్చుకుని రాజకీయం మొదలుపెట్టారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కిరణ్‌కుమార్ కేంద్ర పెద్దలతో వరుసగా సమావేశమయ్యారు. పార్టీ ముఖ్యనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ సంఘటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్ సంతోష్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పతో వేర్వేరుగా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయాలతో పాటు కర్ణాటక ఎన్నికల మీద వీరు సమగ్రంగా చర్చించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే కర్ణాటకలో వారిని ఆకర్షించడానికి తెలుగు నేతలతో ప్రచారం చేయించాలని అన్ని పార్టీలూ భావిస్తున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్‌లో సుదీర్ఘ అనుభవం, రాయలసీమకు, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చెందిన కీలక నేత కావడంతో కిరణ్ కుమార్ రెడ్డి కర్ణాటకలో ప్రచారం చేస్తే తమకు మైలేజీ వస్తుందని బీజేపీ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. తమ లెక్కల ప్రకారం కిరణ్‌కుమార్ కర్ణాటక ఎన్నికల్లో ప్రభావం చూపిస్తారని పార్టీ జాతీయ నాయకత్వం అనుకుంటున్నట్లు తెలుస్తోంది.

**మహా సిటీ**

RNI APTEL/2010/34498

Voume:12 April : 2023 Issue: 11

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# మిడ్ అట్లాంటిక్ లో తానా మహిళా దినోత్సవ వేడుకలు




మిడ్ అట్లాంటిక్ తానా టీం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. 600 మందికి పైగా ఫిలడెల్ఫియా మరియు సౌత్ జెర్సీ పరిధిలో నివాసముంటున్న ఎందరో ప్రవాస తెలుగింటి ఆడపడుచులు, ఈ వేడుకకు హాజరై ఆటపాటలతో, నృత్య ప్రదర్శనలతో, ఫ్యాషన్ షోలతో ఉత్సాహంతో సందడి చేసారు. మగువలు, చిచ్చర పిడుగులు (పిల్లలు) ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రస్నా బేబీ, సింహాద్రి ఫేమ్ చిత్ర కథానాయిక అంకిత ఝవేరి రాకతో వేడుక మరింత శోభాయమానంగా మారింది. ఫిలడెల్ఫియాలో నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు శుభాకాంక్షలు తెలిపారు. తానా 23వ మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి మాట్లాడుతూ.. "సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్య, వైద్య, వ్యాపార, రాజకీయ, క్రీడ, ఆర్థిక, అంతరిక్ష, టెక్నాలజీ వంటి పలు రంగాలలో మహిళలు ఎన్నో విజయాలు సాధిస్తున్నారు. రంగం ఏదైనా పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలు అందుకుంటున్నారు" అని అన్నారు. "మహిళలు మీకు జోహార్లు" అని వందనం చేసారు. తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి మాట్లాడుతూ.. "స్త్రీల జీవన ప్రమాణాలు దేశ అభ్యున్నతికి కొలమానాలు. ఒక తల్లిగా, తోబుట్టువుగా, బిడ్డగా, భార్యగా రకరకాల అవతారాలలో మగవారి జీవితానికి ఒక అర్థం పరమార్థం తెచ్చే మహిళామూర్తులందరికి పాదాభివందనం" అని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో తానా విమెన్ కోఆర్డినేటర్ ఉమా కటికి ప్రసంగం మహిళలందరిలోను స్ఫూర్తినింపేలాగా సాగింది. తాను ఉమెన్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్‌గా అందించిన సేవలు, గృహహింసకు లోనైనా మహిళలకు, వరకట్న వేధింపులకు గురైన మగువలకు తానూ ఆసరాగా నిలిచిన పలు సందర్భాలు నెమరేసుకున్నారు. వైద్య రంగంలో అత్యున్నత సేవలందిస్తున్నందుకు గాను ప్రముఖ వైద్యురాలు డా. శైలజ ముసునూరు, డా. ప్రమీల మోటుపల్లి, డాక్టర్ ప్రశాంతి బొబ్బా, స్వర్ణ జెవెలర్స్ అలివేలు రాచమడుగు, మిస్ ఇండియా డెలావేర్ శ్వేతా కొమ్మోజిని ఘనంగా సత్కరించారు.

ధీర వనితలు: మిడ్ అట్లాంటిక్ మహిళా కోఆర్డినేటర్ సరోజ పావులూరి, భవాని క్రొత్తపల్లి, లక్ష్మి ముద్దన, మనీషా మేక, రాజేశ్వరి కొడాలి, భవాని మామిడి, దీప్తి కొక, రమ్య పావులూరి, లక్ష్మి కసుకుర్తి, మైత్రి నడింపల్లి, ఇందు పొట్లూరి, రూప ముద్దన, హిమబిందు కోడూరు, రాణి తుమ్మల, స్మిత తదితరులు కార్యక్రమ విజయానికి కృషి చేసారు. ఈ కార్యక్రమంలో తానా 23వ మహాసభల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, మిడ్ అట్లాంటిక్ ప్రాంత ప్రతినిధి సునీల్ కోగంటి, తానా ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, తానా టీం స్క్వేర్ కో చైర్ కిరణ్ కొత్తపల్లి, రంజిత్ మామిడి, చలం పావులూరి, ఫణి కంతేటి, ప్రసాద్ క్రొత్తపల్లి, విశ్వనాథ్ కోగంటి, రామ ముద్దాన, రవి తేజ ముత్తు, కృష్ణ నందమూరి, కోటి బాబు యాగంటి, సాంబయ్య కోటపాటి, గోపి వాగ్వాల, సతీష్ మేక, సతీష్ చుండ్రు, వెంకట్ సింగు, మూర్తి నూతనపాటి, రమణ రాకోతు, హరీస్ బర్గ్ తానా టీం, తెలుగు అసోసియేషన్ అఫ్ గ్రేటర్ డెలావేర్ వాలీ అధ్యక్షులు ముజీబుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.



#Raja4Secretary
#TeamKodali

# మానవసేవే మాధవసేవ
# ఇదే నేనెరిగిన పరమ సత్యం

## సేవ కార్యక్రమాలు

తానా ద్వారా యువత కోసం వినూత్నంగా హైస్కూల్ విద్యార్థులకు SAT/ACT కోచింగ్, పిల్లలకు మేధస్సు పెంపుదలకు ఉపయోగపడేలా వేలాది మంది పిల్లలకు తానా వేసవి శిక్షణ శిబిరం ద్వారా మ్యాథ్స్, సైన్స్, ఆర్ట్స్, చెస్ వంటి కార్యక్రమాలతో పాటు సి. పి. ఆర్. శిక్షణా శిబిరాలు, మెగా హెల్త్ క్యాంపుల నిర్వహణ సుమారు [illegible] మందికి శస్త్ర చికిత్సలు, ఇంకా ఎంతోమందికి వైద్యసేవలు, పాఠశాలలకు అభివృద్ధి, రోడ్డు సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు, విద్యాసౌకర్యాలు మెరుగు, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సహాయం అమెరికాలోనూ ఇండియాలోనూ వేలాది మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, పాఠశాల సామాగ్రి పంపిణీ, తానా [illegible] కె రన్, సంక్రాంతి సంబరాలు, వాలీబాల్ పోటీలు, ఫుడ్ డొనేషన్, తానా చైతన్య స్రవంతిలో మహిళలకు కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, వ్యవసాయదారులకు రైతు రక్షణ కిట్లు, పవర్ స్ప్రేయర్ల పంపిణీ, పాడి పరిశ్రమకు వ్యవసాయ ఆధునిక యంత్రాలు, యోగా ధ్యాన శిబిరాలు, స్థానిక ఆహార కేంద్రాలకు విరాళాలు, అష్టావధానం, ఘంటసాల వర్ధంతి వంటి కార్యక్రమాల నిర్వహణ, [illegible] మంది పోచంపల్లి చేనేత కార్మికులకు ఆసు యంత్రాలు అందించడానికి విరాళాల సేకరణ, కోవిడ్ మహమ్మారి సమయంలో తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది పేద ప్రజలకు భోజనం, నిత్యావసర వస్తువుల పంపిణీ,ఫ్రంట్ లైన్ వర్కర్లకు ఫుడ్ ప్యాకెట్ల పంపిణీ, అనాథ ఆశ్రమాలు, పాఠశాలలోని పిల్లల కోసం దుప్పట్లు, నిరుపేద మహిళలకు చీరల పంపిణీ, పోలీసులకు ప్రజలకు హెల్మెట్ల విరాళం, చేనేత కుటుంబాలకు ఆర్థిక చేయూత.



RAJA KASUKURTHI
201 270 8648

PLEASE VOTE FOR ME
TANA SECRETARY
(2023-2025)

## నా లక్ష్యాలు

ప్రతిష్ఠాత్మకమైన తానా సంస్థ నిర్వహించే కార్యక్రమాలను తానా సభ్యులు అందరికీ నిబద్ధతతో పారదర్శకంగా తెలియజేయడం

ఉత్తర అమెరికాలో తానా సభ్యులు అందరికీ ఎల్ల వేళలా అందుబాటులో వుండి, సభ్యుల అభిప్రాయలను సేకరించి, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను సమన్వయపరచడంలో దోహదపడడం

తానా సంస్థ మూలాలు, విలువలను కాపాడుతూ, సభ్యులు, పూర్వాధ్యక్షులు మరియు ప్రస్తుత నాయకత్వం సలహాలు, సూచనలతో, సంస్థ పనితీరును మరింత మెరుగు పరచడానికి, అందరికీ ఆమోదయోగ్యమైన విధానాలు ప్రణాళికలను రూపొందించడం.

## నిర్వహించిన పదవులు

* 2021 - 23 తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో ఆర్డినేటర్
* 2019 - 21 తానా రీజినల్ కో ఆర్డినేటర్,న్యూజెర్సీ
* 2017 - 19 తానా బ్యాక్‌ప్యాక్ కో చైర్

---

# PLEASE VOTE



# SHASHANK YARLAGADDA

For INTERNATIONAL COORDINATOR
(2023-2025)

## SERVICE IS OUR MISSION

## MY COMMUNITY SERVICE HISTORY

As a TANA Sports Coordinator I had the privilege and a great opportunity to serve TANA and our Telugu Community in both USA and India. I have put my blood and sweat to bring our #NexGen youngsters and Telugu communities together as one through 40+ national and unique sporting events across US and India. Along the way, I got an opportunity to set unprecedented records in 46 years of TANA history.

TANA Sports Coordinator (2021 – Present)
TANA Youth Leadership & Promotion Co-Chair (2019-2021)
Key Member in Telugu Association of Mississippi
Key Member in Jackson State University Indian Association

### KEY PROJECTS & ACCOMPLISHMENTS:

- Launched FIRST EVER National Cricket Tournament: – TANA Cricket Cup-2022 coveringAll TANA Regions and covering all of USA. Total of 150+ teams have participated in this event.
- FIRST EVER Women's National sporting event by TANA for all Telugu women across the nation: – TANA Women's National Throwball Championship.
- First ever All-South India Wheelchair Cricket tournament in Vizag, India: – TANA Differently Abled Wheelchair South India Cricket Cup.
- TANA now owns the record of being the first organization to conduct such Wheelchair Cricket tournament in South India - December 2022.
- FIRST EVER to Introduce TANA 3on3 Basketball Tournament and TANA American Flag Football League to get our #NexGen youth involved into TANA activities.
- Launched a new sporting event in India to motivate the disabled through sports. Inaugurated TANA Differently Abled Wheelchair Cricket Cup (Andhra Pradesh VS Telangana) – January 2022.
- Online Chess Camps and Chess Tournaments for Juniors, and kids through a reputable Chess mastersand coaching center TANA Online Chess Camp & Chess Tournament in 2021 & 2022.
- Unique competition program for the little kids called TANA Kids & Games to get the little ones active and involved.
- Planned and part of multiple TANA Men's Volleyball & Women's Throwball Championship's across multiple TANA regions and City levels.
- Part of TANA T5 Women's Cricket Tournament, TANA Kids Cricket Tournament and TANA T7 Men's Cricket Tournament in TANA Ohio Valley Region.
- Conducted TANA T20 Cricket Tournament, TANA T10 Cricket Tournament, and multiple different format tournaments across multiple TANA Regions and City levels in USA.
- First ever Virtual Cricket tournament in TANA DFW Region – TANA Super Strikers VR Cricket Tournament.
- Conducted multiple TANA Tennis & Badminton Tournament's across multiple TANA Regions and City levels.
- Sponsored and helped feed the needy women and kids through our TANA Annapurna, a TANA Foundation Program in Vijayawada, India.

601-345-0543    yshashi8@gmail.com

# టీటీఏ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీటీఏ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి ఉపన్యాసంతో ఈ కార్యక్రమం మొదలైంది. ఆయన మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధిలో మహిళల పాత్రను అద్భుతంగా వివరించారు. మహిళలు ఇకపై కూడా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, ఏసీ ఛైర్ డాక్టర్ హరనాథ్ పొలిచెర్ల, ఏసీ కో-ఛైర్ డాక్టర్ మోహన్ పట్లోళ్ల, ఏసీ డాక్టర్ విజయపాల్ రెడ్డి కూడా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడారు. ఆరోగ్య శాఖలో మహిళలు ఎంత కీలక పాత్ర పోషిస్తున్నారో ఆమె వివరించారు. మరింత మంది మహిళలు ఈ రంగంలోకి రావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమెను 'టీటీఏ-వుమెన్ ఆంత్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో టీటీఏ సత్కరించింది. అనంతరం మహిళా సాధికారత, మహిళలకు సమాన హక్కులు కల్పించడం తదితర అంశాలపై తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని టీటీఏ మహిళా నేతలు స్వాతి చెన్నూరి, సంగీత రెడ్డి, కవిత రెడ్డి, ఉషా రెడ్డి, రామ వనమ, ప్రియాంక తదితరులు విజయవంతంగా నిర్వహించారు. వీరందరికీ టీటీఏ ధన్యవాదాలు తెలిపింది. ఈ వేడుకల్లో 'టీటీఏ-మహారాణి' పేరిట అందాల పోటీలు కూడా నిర్వహించారు. ఈ పోటీల్లో రమ్య అయ్యంకి విజేతగా నిలవగా.. నీలిమ బొడ్డు మొదటి రన్నరప్, సౌమ్య పందిరి రెండో రన్నరప్ అవార్డులు అందుకున్నారు.






# హైదరాబాద్‌లో ఆటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఆటా) అంతర్జతీయ మహిళా దినోత్సవ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా జస్టిస్ శ్రీమతి శ్రీసుధ , శాసనమండలి సభ్యురాలు శ్రీమతి సురభి వాణి పాల్గొన్నారు. ఆటా ఉమెన్స్ కోఆర్డినేటర్ ఇందుకుమార్ స్వాగతంతో ప్రారంభమయిన ఈ కార్యక్రమంలో లైవ్ లింక్ ద్వారా ప్రారంభోపన్యాసం చేసారు. మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించే విధంగా తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు చేసుకోవాలిసిందిగా ఆకాంక్షించారు. కాబోయే ప్రెసిడెంట్(2025-26) జయంత్ చల్లా మాట్లాడుతూ కిక్కిరిసిన హాల్ ను చూసి సంతోషం వ్యక్తపరుస్తూ ఆట సేవా కార్యక్రమాలను వివరించి భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు వస్తాం అని తెలిపారు. ముఖ్య అతిధి జస్టిస్ సుధ మాట్లాడుతూ కుటుంబము ,విలువలు ,వివాహ వ్యవస్థ ఇవేవీ మనం మరవద్దని బాధ్యతలు వాటిని బట్టే మనకు జీవితంలో ప్రమోషన్ ఉంటుందని బిడ్డగా భార్యగా తల్లిగా అత్తగా అమ్మమ్మగా ఇవన్నీ కావాల్సిందేనని ముఖ్యంగా ఇప్పటి యువతీ యువకులు వారి ఆలోచన దృక్పథం లివింగ్ టుగెదర్ పిల్లలు వద్దు అనేది పూర్తిగా సమంజసము కాదని అన్ని బాధ్యతలు పరిపూర్ణంగా నిర్వహించినప్పుడే పరిపూర్ణమైన జీవితంగా భావించాలని అన్నారు. ఆటా కోశాధికారి సతీష్ రెడ్డి ఆటా సేవలు గురించి ప్రసంగించారు. ఎస్సీడీ గ్రూప్ రాయల్ పెవిలియన్ మొకిల్ల చైర్మన్ శ్రీ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆటా చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.

ఆటా ఇండియా రెప్రెసెంటేటివ్ లోహిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ అమృత్ ముళ్ళపూడి, ఇండియా అడ్వైజర్ సురేందర్రెడ్డి తదితరులు తోడ్పాటు అందించారు. అవార్డులను ఎంపిక చేయడంలో సాకేత్ పూర్తి సహకారం అందించారు.



# న్యూయార్క్ టిటిఎ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవ సంబరాలు

తెలంగాణా సంస్కృతికి ప్రతిబింబమై, ప్రవాస తెలంగాణా ప్రజల వారధిగా ముందుకు దూసుకుపోతున్న న్యూయార్క్ తెలంగాణా తెలుగు సంఘం ఆధ్వర్యంలో న్యూయార్క్ నగరంలో శివరాత్రి సంబరాలు- మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించిఒక కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. కొత్తగా మహాశివరాత్రి పండుగ కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన విభిన్నమైన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను ఉర్రూతలూగించాయి. సంస్థ అధ్యక్షుడు సునీల్ రెడ్డి గడ్డం, డైనమిక్ టీం వాణి సింగిరికొండ, గీత కంకణాల, రవీందర్ కోడెల, హారిక జంగం, ప్రసన్న మధిర, కృష్ణా రెడ్డి తురుక, పద్మ తాడూరి, హరిచరణ్ బొబ్బిలి, సుదీర్ సువ్వ, నరోత్తం రెడ్డి, అలేఖ్య వింజమూరి, మరియు ప్రవీణ్ కుమార్ చామ జట్టుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఉషారెడ్డి మన్నెం, సహోదర్ పెద్దిరెడ్డి, పవన్ కుమార్ రవ్వ, మల్లిక్ రెడ్డి, టిటిఎ న్యూయార్క్ ఆర్‌విపి సత్యారెడ్డి గగ్గినేపల్లి, సహాయ సహకారాలు అందించగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ గాయని మధుప్రియ, రేలారే రేలా గంగ, శ్రావ్య మానస, శ్రీకాంత్ లంక ఆలపించిన పాటలు ఆహుతులను ఒక రేంజ్ లో ఊపేశాయి. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన లావణ్య శ్రీనాథ్ మొత్తం కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నడిపించారు. కార్యక్రమంలో స్టానిక బాల కళాకారుల వెరైటీ నృత్యాలు, డ్యాన్సులు కనువిందు చేసాయి. ప్రముఖ దర్శకులు కే. విశ్వనా గారి సినిమా పాటల కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది.

# తానా ఎన్నికలు 2023...పోటాపోటీ ప్రచారాలు

తానా ఎన్నికలకు రంగం సిద్ధం అయింది. ప్రస్తుతం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న గోగినేని శ్రీనివాస్ నరేన్ కొడాలి గతంలో తానా అధ్యక్ష పదవికి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఈసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మళ్లీ రంగంలోకి దిగారు. ఒకటి రెండు పోస్టులకు తప్ప దాదాపు అన్ని పోస్టులకు ఇరువర్గాలు పోటా పోటీగా నామినేషన్ వేశారు. విశ్వసనీయ మైన, నమ్మకమైన మరియు నిస్వార్థ సేవకులను ఎన్నుకోండి మరియు విలువలతో కూడిన ప్రభావవంతమైన సేవను అందించ డానికి మాకు వీలు కల్పించండి అంటూ నరేన్ కొడాలి టీమ్ కోరుతుంది.

మేము సేవ చేయడానికి ఇష్టపడతాము మరియు జీవిస్తాము. దార్శనికత కలిగిన పెద్దలు, పూర్వ నాయకుల ఆశీస్సులు సలహాల సమిష్టి నిర్ణయం తో ముందుకు వెళతామని, దాతలు మరియు సభ్యుల ఓటు వేసి తమకు సేవ చేసే అవకాశం కల్పించా లని కోరుతున్నారు. ఎన్నికల బరిలో దిగిన కొడాలి టీమ్ తమ ప్యానెల్ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించాయి.

మరోవైపు సభ్యుల మద్దతుతోనే గెలుపు సాధ్యం అంటూనే తానాలో సరికొత్త శకానికి నాంది పలకాలంటే టీమ్ గోగినేనికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. సేవ చేసి వస్తున్నాము, సేవ చేస్తూ వస్తున్నాము, సేవ చేయటానికే వస్తున్నాము. బలపరచండి, గెలిపించండి అని కోరుతున్నారు. ఎన్నికల బరిలో దిగిన గోగినేని శ్రీనివాస్ తమ ప్యానెల్ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పదవికి డా. నరేన్ కొడాలి, గోగినేని శ్రీనివాస పోటీ పడుతున్నారు. తానా కార్యదర్శి పదవికి రాజా కసుకుర్తి, అశోక్‌బాబు కొల్లా పోటీ పడుతున్నారు. ట్రజరర్ పదవికి భరత్ మద్దినేని, శిరీష తూనుగుంట్ల పోటీ పడుతున్నారు. జాయింట్ సెక్రటరీ పదవికి వెంకట్ కోగంటి, శ్రీని యలవర్తి పోటీ పడుతున్నారు. జాయింట్ ట్రెజరర్ పదవికి సునీల్ పంత్ర, రజనీకాంత్ కాకర్ల పోటీ పడుతున్నారు.

కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ పదవికి లోకేష్ కొణిదెల, వాసిరెడ్డి వంశీ కృష్ణ, కల్చరల్ సర్వీస్ కో ఆర్డినేటర్ పదవికి ఉమ ఆర్ కటికి, మాధురి ఎల్లూరి, ఉమెన్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ పదవికి రజని ఆకురతి, భోగవల్లి పద్మ పోటీ పడుతున్నారు. కౌన్సిలర్ ఎట్ లార్జ్ పదవికి సతీష్ కొమ్మన, సతీష్ పునటి, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పదవికి ఠాగూర్ మలినేని, శశాంక్ యార్లగడ్డ పోటీ పడుతున్నారు. స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పదవికి శ్రీధర్ కుమార్ కొమ్మాలపాటి, నాగమల్లేశ్వరరావు పంచుమర్తి పోటీ పడుతున్నారు. తానాలోని ఫౌండేషన్, బోర్డ్ పదవులకు పోటీ తీవ్రంగా కనిపిస్తోంది.

బోర్డ్ డైరెక్టర్ పదవులకు నరేన్ కొడాలి ప్యానల్ నుంచి శ్రీనివాస్ లావు, రవి పొట్లూరి, డా. ప్రసాద్ నల్లూరి, రవి మందలపు పోటీ పడుతున్నారు. ఫౌండేషన్ పదవులకు నరేన్ వర్గం నుంచి హేమ కానూరు, భక్తబల్లా, శ్రీనివాస్ ఎండూరి, శ్రీనివాస్ కూకట్ల పోటీ పడుతున్నారు. శ్రీనివాస గోగినేని వర్గం నుంచి బోర్డ్ పదవులకు వెంకటరమణ యార్లగడ్డ, మురళీ తాళ్ళూరి, శ్రీనివాస్ ఉయ్యూరు పోటీ పడుతున్నారు. ఫౌండేషన్ పదవులకు రవిసామినేని, సుమంత్ రామ్ సెట్టి, దినేష్ త్రిపురనేని, రాంప్రసాద్ చిలుకూరి, లక్ష్మణ్ పర్వతనేని పోటీ పడుతున్నారు. రీజినల్ రిప్రజెంటేటివ్ పదవులకు రెండు వర్గాల నుంచి పలువురు పోటీ పడుతున్నారు.




**అవకాశమిస్తే తానా సేవలను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళతాను**

తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా పనిచేసిన నేను ప్రస్తుత ఎన్నికల్లో ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పదవికి పోటీ చేస్తున్నాను. గతంలో తానాలో వివిధ పదవులను నిర్వహించాను. జాక్సన్ స్టేట్ యూనివర్సిటీ ఇండియన్ అసోసియేషన్ లో కీ మెంబర్‌గా ఉన్నాను. మిస్సిసిపి తెలుగు అసోసియేషన్‌లో కూడా పనిచేశాను. 2019 -21లో తానా యూత్ లీడర్‌షిప్, ప్రమోషన్ కో చైర్‌గా వ్యవహరించాను. 2021 నుంచి ప్రస్తుతం వరకు తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్నాను. క్రికెట్, త్రోబాల్ వంటి ఆటల పోటీలను వినూత్నంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో నన్ను ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్‌గా గెలిపించాల్సిందిగా కోరుతున్నాను.




**తానా కార్యదర్శిగా మీకు సేవలందించే అవకాశం ఇవ్వండి**

తానా ద్వారా అమెరికాలనూ, జన్మభూమిలో ఉన్న తెలుగువారికోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేశానని, ఎంతోమంది విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను ఇచ్చానని తనను ఈ ఎన్నికల్లో కార్యదర్శిగా గెలిపిస్తే మరిన్ని కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. తానాలో అంచెలంచెలుగా పదవులను అందుకుంటున్న రాజా కసుకుర్తికి మంచి పేరు ఉంది. దానికితోడు కార్యక్రమాలను చేయడంలో యాక్టివ్‌గా కూడా ఉంటారన్న ఇమేజ్ ఉంది. గతంలో ఆయన తానా కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్‌గా, తానా రీజినల్ కో ఆర్డినేటర్‌గా, తానా బ్యాక్‌ప్యాక్ కో చైర్‌గా పనిచేసినప్పుడు ఆయన చేసిన సేవలు అందరికీ తెలిసిందే.




**సేవా కార్యక్రమాల్లో ఎక్కువమందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యం, కలిసి నడుద్దాం...**

తానాలో జరిగే కార్యక్రమాల్లో ఎక్కువమంది తెలుగువాళ్ళు పాల్గొనేలా, సేవా కార్యక్రమాల్లో ఎక్కువమంది పాలుపంచుకునేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకుని తాను ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పదవికి పోటీ చేస్తున్నానని చెప్పారు. తానాలోని సభ్యులంతా కలిసి నడవాలని, ప్రపంచంలోని తెలుగు సంఘాలను కలుపుకుని తానా కార్యక్రమాలు చేయాలన్న లక్ష్యం నాకు ఉంది. అందుకు అనుగుణంగా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్‌గా నన్ను గెలిపిస్తే నా ఆశయంతోపాటు తానా వేదికగా మిమ్మల్నంతా కలుపుకుని కార్యక్రమాలు విజయవంతానికి కృషి చేస్తాను. ప్రపంచంలోని తెలుగు కమ్యూనిటీకి, తెలుగు సంఘాలకు తానా కార్యక్రమాలు తెలుసుకునేలా చేస్తాను. వారిని కూడా ఇందులో భాగస్వాములయ్యేలా పెద్దలతో కలిసి కృషి చేస్తానని చెబుతున్నారు.






# స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ ఉగాది వేడుకలు



స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యూరిచ్ నగరంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల ఆటపాటలతో ఉగాది వేడుకలు కన్నుల పండువగా కొనసాగాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో చిదంబరేశ్వర పాఠశాలకు చెందిన 23 మంది చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉగాది వేడుకలో సాయికృష్ణ, ప్రవీణ్ గౌతమ్, రాయ్, గీతా విజయ్ వంటి గాయకులు చాలా ఉల్లాసంగా తెలుగు పాటలు (కరోకే) పాడారు. ఉగాది పంచాంగ శ్రవణంతో ప్రారంభమైన కార్యక్రమం డీజేతో ముగిసింది.

# వైభవంగా వేటా మహిళా దినోత్సవ వేడుకలు



వేటా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సిటీ మేయర్ నాన్సీ క్లైన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి మహిళలు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. సుమనా గంగి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మొదట వేటా వ్యవస్థాపకురాలు ఝాన్సీ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు పురస్కారాలు అందజేశారు.

అనంతరం ఆమె ప్రసంగిస్తూ.. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" స్త్రీలను గౌరవంగా చూసే చోట దేవతలు ఉంటారని, ఎక్కడ స్త్రీలను చిన్నచూపు చూస్తారో అక్కడ చేసిన పనులు వ్యర్థమవుతాయని చెబుతోందని అన్నారు. అలాగే వేటా సంస్థ మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత, మహిళా సాధికారతకు, అభ్యున్నతికి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రణాళికలను వివరించారు. యాంకర్ మధు నెక్కంటి తన వాక్చాతుర్యంతో అందరితో ఆడుతు పాడుతు కార్యక్రమాన్ని రక్తికట్టించారు. వీటితో పాటు కూచిపూడి నృత్య ప్రదర్శనలు మరియు టాలీవుడ్, బాలీవుడ్ డ్యాన్స్‌తో కూడిన ఈవెంట్ భారీ ఈ కార్యక్రమానికి వచ్చిన వారిని అలరించింది. ఆ తర్వాత రుచికరమైన ఆహారాన్ని అందించారు. ముఖ్యంగా మెహర్ చంటి గారి లైవ్ బ్యాండ్ వారు చేసిన సంగీత విభావరి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నాయి. ముఖ్యంగా మహిళలు చేసిన సంప్రదాయ వస్త్రాలతో చేసిన ఫ్యాషన్ షో ఈ కార్యక్రమానికి హైలైట్ అని చెప్పవచ్చు. అధ్యక్షురాలు శైలజ రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా సంస్థకు కృషి చేస్తే ఎంతో మంది మహిళలకు సేవ చేయగలం అని తెలిపారు. పిదప అతిథి ఉపన్యాసకులు సంధ్య గవ్వ, శ్రీనివాస్ కవిత ఆకుల, సుమన గంగి, స్వాతి నేలభట్ల, నాగిని కొండేల, డా.శ్రీనివాస్ రెడ్డిలకు ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డల్లాస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నవ్యస్మృతి, ప్రతిమారెడ్డిలకు, కోర్ టీమ్ అనురాధ, హైమ అనుమాండ్ల, జయశ్రీ తేలుకుంట్ల, ప్రత్యూష నర్రపరాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు, వాలంటీర్స్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




# ఫిన్లాండ్‌లో శ్రీరామనవమి వేడుకలు...పాల్గొన్న ఎన్నారైలు

శ్రీరామనవమి వేడుకలను ఫిన్లాండ్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పలువురు కుటుంబసమేతంగా హాజరై వేడుకలను చేసుకున్నారు. కాగా ఫిన్లాండ్ తెలుగు సాంస్కృతిక సంఘానికి కొత్త ప్రెసిడెంట్‌గా శ్రీవల్లి అడబాల ఎన్నికయ్యారు. 2015లో ప్రారంభమైన ఈ సంస్థ అంచెలంచెలుగా ఎదుగుతూ అక్కడి తెలుగువారికి చేదోడువాదోడుగా నిలుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత సంతోషంగా జీవించే ప్రజలు కలిగిన దేశాల జాబితాలో అగ్రస్థానంలో నిలిచే ఫిన్లాండ్ తెలుగు సాంస్కృతిక సంఘానికి ఒక మహిళ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం గర్వకారణం. అలాగే, సంఘం ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ కంచెర్ల, కార్యదర్శిగా రోజా రమణి మొలుపోజు, కోశాధికారిగా లక్ష్మీ తులసి పునగంటి, తెలుగు మనబడి ప్రోగ్రాం సమన్వయకర్తగా గోపాల్ పెద్దింటి, కమిటీ సభ్యులుగా ప్రతాప్ కుమార్ గార, అభిలాష్ పెద్దింటి, గాయత్రి దశిక, కృష్ణ కొమందూరు, కిరణ్మయి గజ్జెల, రమణారెడ్డి కరుమూరు, సత్యసాయి బాబు పగడాల, సుభాష్ బొగాడి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఈ నెల 25న ఉగాది, శ్రీరామనవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించింది. ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలుగువారికి మరింత చేరువగా ఉంటామని నూతన అధ్యక్షురాలు శ్రీవల్లి అడబాల ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# మస్కట్‌లో సీతారాముల కళ్యాణం

ఒమాన్ రాజధాని మస్కట్‌లోని శ్రీ కృష్ణ మందిరంలో వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తులకు కనువిందు చేసింది. అరటి తోరణాలు మొదలు జీలకర్ర బెల్లం వరకు పూజకు అవసరమైన మొత్తం సామాగ్రిని స్థానికంగా ఒమాన్ నుండి సమకూర్చుకోగా వారణాసి నుండి ప్రత్యేకంగా వచ్చిన పురోహితులు కప్పగంతుల దత్తాత్రేయ శర్మ, సత్యాధిత్యలకు స్థానికంగా ప్రవాసీ పండితులయిన విజయకుమార్ తోడవడంతో వేదమంత్రాల మధ్య తెల్లవారు నుండి మొదలయిన కార్యక్రమం రాత్రి వరకు అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, నివేదన అనంతరం ఉత్సవమూర్తులకు భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాలు, భక్తుల కరతాళ ధ్వనులు, జయ రామ స్తోత్రాల నడుమ కల్యాణ క్రతువు పూర్తయింది. సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను స్థానిక తెలుగు ప్రముఖులు గుడేటి మధుసూధన్, సత్య వెంకట్, వెంకట కృష్ణారావు సత్తి, చందక రాందాస్‌లు పర్యవేక్షించారు. వేయికిలో మీటర్ల దూరంలోని సలాల, సోహార్, ఇబ్రి ఎడారి ప్రాంతాల నుండి కూడా వందల సంఖ్యలో భక్తులు మస్కట్‌కు తరలి వచ్చారు.



# వర్జీనియాలో ఘనంగా ఆటా మహిళా దినోత్సవ వేడుకలు

అమెరికా తెలుగు సంఘం (ఆటా) వర్జీనియా లో ఏప్రిల్ 1 వ తేదీశనివారం రోజున చిన్మయ సౌమ్యనాథ్, చాంటిలి నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు Embrace Equity థీంతో దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆటా అధ్యక్షురాలు శ్రీ మతి మధు బొమ్మినేని గారు, ఉపాధ్యక్షులు జయంత్ చల్లా గారు, పూర్వ అధ్యక్షులు భువనేష్ బుజాల గారు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుధీర్ బండారుగారు దీపాలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆటా అధ్యక్షురాలు శ్రీ మతి మధు బొమ్మినేనిగారు వేడుకలకు పాల్గొనందుకు వారికి ఆటా వర్జీనియా టీం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. శ్రీమతి మధు బొమ్మినేని గారు, .శ్రీ జయంత్ చల్లా గారు,.శ్రీ భువనేష్ బుజాల గారు మాట్లాడుతు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ప్రారంభించిన మొదటి జాతీయ తెలుగు సంస్థ ఆటా, 11వ వార్షికోత్సవం EmbraceEquity థీం తో 2023 అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. ఈ సందర్భంగా ఆటా సంస్థ వాషింగ్టన్ ఏరియాలోని వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన మహిళ నాయకులను సత్కరించారు.రచ్న సిజెమొరె హైజెర్ చైర్ మెంబెర్ అట్ లర్జ్ ఫర్ ఫేర్ఫాక్స్ కౌంటి స్కూల్ బోర్డ్బీమగ్దలెన జన్సన్ ఓబాజి – అధినేత్రి ఫర్ ఎవైస్ సోల్యుసన్స్ కార్పొరేషన్బీఅనుపమ కటికనేని (అధినేత్రి –తారు టెక్నోలోజీస్).

ఆటా అధ్యక్షురాలు శ్రీ మతి మధు బొమ్మినేని గారు మరియు వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన మహిళ నాయకురాల్ల అనసూయ మల్యావంథం( డ్యాన్స్ అకాడమి), శ్రీలక్ష్మి రేపల్లి (ఎంటెర్టైన్మెంట్), విజయ రాల్లబండి (రియల్ ఎస్టేట్), స్వప్న నాగిరెడ్డి– (ఐటి ఎగ్జి క్యూటివ్ ఫొర్ బ్యాంక్) తో సాముహిక చర్చలలో పాల్గొని మహిళలు వారి వారి రంగాల్లో వారి అనుభవాలతో పాటు మహిళా సాధికారత, మహిళా ఆరోగ్యం, మహిళా అభ్యున్నతి, ఆర్థిక స్వాతంత్ర్యం అంశాలపై వారి విలువైన అభిప్రాయాలను,సలహాలను, సూచనలను అందరితో పంచుకున్నారు.స్వర్ణదేవి గుడ్ల ప్రత్యూష నరపరాజు వారి సహకారం తొ ప్యానల్ చర్చ ముగిసింది.

ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుధీర్ బందారు గారు నేతృత్వంలో సాముహిక చర్చలలో పాల్గోన్న జయంత్ చల్లా గారు(గవర్నర్ నామినేట్ –వర్జీనియా చిన్న వ్యాపారం కమీషన్) మరియు అనుపమ కటికనేని (అధినేత్రి –తారు టెక్నోలోజీస్) గారు చిన్న వ్యాపారం గురించి వారి అనుభవాలతో పాటు విలువైన అభిప్రాయాలను, సలహాలను, సూచనలను అందరితో పంచుకున్నారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవం గా జరిగిన ఈ వేడుకలలో మహిళలు చాలాఉత్సాహం గా పాల్గొన్నారు.అన్ని వయస్సుల వారి ఫ్యాషన్ షో, పిన్నలు పెద్దల చే వివిధ నృత్య కర్యక్రమాలు, క్విజ్ పోటీలు ఇంకా మరెన్నో కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు బహూకరించారు. అలానే స్వచ్చందంగా కార్యక్రమాలు నిర్వహించిన నేటితరం పిల్లలందరికీ ఆటా మెమెంటో లు బహూకరించారు.

## శ్రామిక దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న సింగపూర్ తెలుగు సమాజం (STS)




సింగపూర్ తెలుగు సమాజం శ్రామిక దినోత్సవ వేడుకలను ప్రత్యేకంగా తెలుగు కార్మిక సోదరులు మరియు సోదరీమణుల కోసం నిర్వహించాలని నిర్ణయిం చింది. ఫ్లైయర్‌లో పేర్కొన్న కార్య క్రమాలలో పాల్గొనడా నికి ఆసక్తి ఉన్నవారు లేదా సహాయం చేయదలచిన దాతలు దయచేసి ఫ్లైయర్‌లో పేర్కొన్న వ్యక్తులను సంప్రదించండి

## సింగపూర్‌లో ఘనంగా శతచండీహోమం...



సింగపూర్ చైనాటౌన్‌లోని శ్రీ మారియమ్మన్ ఆలయంలో శతచండీ హోమం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహా కుంభాభిషేక క్రతువును పురస్కరించుకొని మండల పూజలు, స్థానిక ఆర్యవైశ్య కుటుంబాలు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించాయి. క్లబ్ సెక్రటరీ నరేంద్ర కుమార్ నారంశెట్టి ఈ కార్యక్రమ బాధ్యతలను క్లబ్ సీనియర్ సభ్యుడైన ముక్కా కిషోర్‌కి అప్పగించి నిర్విఘ్నంగా పూర్తి చేశారు. వాసవి క్లబ్ దశమ వార్షికోత్సవ సమయంలో ఎంతో అరుదైన మహా కుంభాభిషేకం చేయటం ఆర్యవైశ్యులపై శ్రీ వాసవి అమ్మవారి కృపకు నిదర్శనమని క్లబ్ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులైన వెంకట్ నాగరాజ్ కైలా, గౌరవ సెక్రటరీ మంచికంటి శ్రీధర్ అన్నారు. ఇంతటి భక్తి ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకోవటం ఇక్కడి ఆర్యవైశ్యుల సంఘీభావానికి నిదర్శనమని క్లబ్ అధ్యక్షులైన అరుణ్ కుమార్ గట్లూరు, క్లబ్ సెక్రటరీ నరేంద్ర కుమార్ నారంశెట్టి ఆనందం వ్యక్తం చేశారు. వాసవిక్లబ్‌లో సీనియర్ సభ్యులైన మురళి కృష్ణ పబ్బతి, రాజశేఖర్ గుప్త, మకేష్ భూపతి,నూతన సభ్యులైన సుమన్ రాయల, ఆనంద్ గందె, వినయ్, కిషోర్ శెట్టి, సరిత, ఫణీష్, వాసవి మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాద బలం లేకపోతే ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించటం అసాధ్యమని అభిప్రాయపడ్డారు. అలాగే ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగేందుకు వాసవి క్లబ్ మెర్లయన్ కార్యనిర్వాహక విజయ్ సారధి పాడి, శ్రీకాంత్ నూతిగట్టు, సరితా దేవి, దివ్య గాజులపల్లి, భార్గవి, హేమ కిషోర్, రాజశేఖర్ గుప్త, శ్రీవాణి, చైతన్య పురుషోత్తం, వాసవి ఫణీష్, హేమ కిషోర్‌ల తమ విశేష సహకారాన్ని అందించారు.

# సంబరాల లక్ష్యాలను వివరించిన నాట్స్ నాయకత్వం



నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు సంబరాల కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, సహజ నటి జయసుధ, సీనియర్ దర్శకులు కోదండరామిరెడ్డి, బి.గోపాల్, డైలాగ్ కింగ్ సాయి కుమార్, ప్రముఖ హాస్య నటుడు ఆలీ, యువ నటుడు ఆది సాయికుమార్, యువ దర్శకులు గోపిచంద్ మలినేని, అవసరాల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సేవే గమ్యం నా నినాదం.. విధానం: బాపయ్య చౌదరి(బాపు) నూతి, నాట్స్ అధ్యక్షుడు**

నాట్స్ హెల్ప్ లైన్ ద్వారా అమెరికాలో తెలుగువారికి కొండంత అండగా నిలబడుతుందని నాట్స్ అధ్యక్షుడు బాపయ్య చౌదరి(బాపు) నూతి తెలిపారు. భాషే రమ్యం సేవే గమ్యం అనేది నాట్స్ నినాదం అని దానికి తగ్గట్టుగానే నాట్స్ సేవా కార్యక్రమాలు చేపడుతోందని బాపు నూతి అన్నారు.

**రాజ్ అల్లాడ, నాట్స్ తెలుగు సంబరాల ఉప సమన్వయకర్త**

అమ్మ నాన్న లకు సత్కారం అనే కార్యక్రమం తల్లిదండ్రులకు మనం ఇచ్చే గౌరవం అని ఇది అనుబంధాలను పెంచుతుందని రాజ్ అల్లాడ తెలిపారు. అమెరికాకు వచ్చి స్థిరపడిన వారు తమ తల్లిదండ్రులకు సంబరాల వేదికపై సత్కారం చేయించే కార్యక్రమం అని వివరించారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు మధ్య ఓ వారధిలా షార్క్ అండ్ డ్రీమర్స్ కార్యక్రమం ఉండబోతుందన్నారు.

**సంబరాల అంతిమ లక్ష్యం సేవే..**

అమెరికా తెలుగు సంబరాల అంతిమ లక్ష్యం కూడా సేవే అని శ్రీధర్ అప్పసాని స్పష్టం చేశారు. సంబరాల ద్వారా వచ్చిన ధనంలో నూటికి 15 శాతం తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవ సంస్థలకు విరాళంగా అందించనున్నామని తెలిపారు. సుమారు దాదాపు 4 నుంచి 5 కోట్ల రూపాయలు ఇలా తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవ కోసమే వినియోగించే అవకాశముందని శ్రీధర్ అప్పసాని పేర్కొన్నారు.

**సంబరాల్లో హోరెత్తనున్న తెలుగు సినీ సంగీతం**

అమెరికా తెలుగు సంబరాల్లో ఈ సారి ఇద్దరు ప్రముఖ సంగీత దర్శకులు మణిశర్మ, థమన్‌లు సంగీతంతో ప్రేక్షకులను అలరించనున్నారని శ్రీధర్ అప్పసాని తెలిపారు.

**నాట్స్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం: అల్లు అరవింద్**

అమెరికాలో తెలుగువారికి నాట్స్ అండగా నిలబడటంలో నాట్స్ చూపుతున్న చొరవ అభినందనీయం అన్నారు. అల్లు రామలింగయ్య శత జయంతి ఉత్సవాల్లో తాను పాల్గొనేందుకు వస్తున్నానని అల్లు అరవింద్ తెలిపారు.

**మన కోసం..మన మేలు కోసం నాట్స్ : సాయికుమార్**

ఎప్పుడూ మనం అని ఆలోచిస్తేనే ఈ సమాజం బాగుంటుం దని.. అలా ఆలోచించే సంస్థే నాట్స్ అని ప్రముఖ నటుడు సాయికుమార్ అన్నారు. మన తెలుగువారి కోసం.. మన తెలుగుకళల కోసం.. ఆలోచించడమే కాకుండా చేతనైనా సాయం చేస్తూ ముందుకు సాగుతున్న నాట్స్‌కు తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని సాయి కుమార్ తెలిపారు.

**నాట్స్ సేవా కార్యక్రమాలు భేష్: జయసుధ**

తెలుగు కళలకు, కళకారులకు నాట్స్ ఎంత గౌరవం ఇస్తుంద నేని నాట్స్ సంబరాల్లో చేపట్టిన శత జయంతి ఉత్సవాలే నిదర్శనమని జయసుధ అన్నారు.

**తెలుగువారికి అండగా నాట్స్ : ఆలీ**

నాట్స్ ఏర్పడిన నాటి నుంచి తనకు నాట్స్‌తో అనుబంధం ఉందని ప్రముఖ నటుడు ఆలీ తెలిపారు. నాట్స్ ఆవిర్భావ వేడుకలకు అమెరికాకు వచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాట్స్ చేపట్టే కార్యక్రమాలకు తన మద్దతు ఉంటుందన్నారు.

**తెలుగు సంబరాలకు వెళ్తున్నందు సంతోషంగా ఉంది: చంద్రబోస్**

తెలుగు భాష ప్రేమికులను, తెలుగు భాష సైనికులను అమెరికాలో కలుసుకోబోతున్నందుకు నాకు ఎంతో సంతోషం గా ఉంది.

**తెలుగు సంబరాలకు వెళ్లడం నా అదృష్టం:** గోపిచంద్ మలినేని

నాట్స్ సంబరాల్లో ఎన్టీఆర్, ఘంటసాల, అల్లు రామలింగయ్య శత జయంతి ఉత్సవాలు చేస్తున్న వేళ నేను ఆ సంబరాలకు వెళ్లడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను.

# డల్లాస్‌లో ఘనంగా నాట్స్ మహిళా సంబరాలు .. అందరిని ఆకట్టుకున్న తెలుగమ్మాయి పోటీ



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్ ) డల్లాస్‌లో మహిళా సంబరాలు నిర్వహించింది. నాట్స్ డల్లాస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు తెలుగు మహిళలు దాదాపు 300 మందికిపైగా హాజరయ్యారు. ఈసారి మహిళా సంబరాల్లో ప్రత్యేకంగా నిర్వహించిన తెలుగు అమ్మాయి కార్యక్రమం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఫ్రిస్కో నగరంలోని వాన్డెర్వెంటెర్ మిడిల్ స్కూల్లో జరిగిన ఈ మహిళా సంబరాల్లో శాస్త్రీయ నృత్యం, జానపద, సినిమా నృత్యం, మెహిందీ, రీల్స్ పోటీలు, మ్యూజికల్ ఛైర్స్ వంటి ఎన్నో కార్యక్రమాలు జరిగాయి. మహిళలకు, యువతకు మరింత ప్రాధాన్యత ఇస్తూ మహిళా,యువ వేదికలను ఏర్పాటుచేసి ఇలాంటి అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నామని నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి అన్నారు. భాషే రమ్యం సేవే గమ్యం అనే నాట్స్ నినాదానికి అనుగుణంగా భాషకి, సేవకి సమ ప్రాధాన్యాన్ని ఇస్తూ అనేక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అమెరికాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి బాపు నూతి వివరించారు.

**తెలుగు సంబరాల్లో తెలుగమ్మాయి ఫైనల్స్..**

తెలుగమ్మాయి ప్రిలిమ్స్‌లో మొదటి మూడు స్థానాలలో గెలిచిన ఫైనలిస్టులు మే 26-28 తేదీలలో జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలు 2023 వేదిక మీద జరిగే ఫైనల్స్‌లో ఇతర నాట్స్ చాప్టర్ల నుండి వచ్చిన ఫైనలిస్ట్‌లతో పోటీ పడతారు. ఈ ఫైనల్స్ లో గెలిచిన వారికి ప్రతి కేటగిరిలో మిస్ నాట్స్ కిరీటంతో పాటు నగదు బహుమతులు ఇవ్వబడతాయి.

# వరుస సినిమాలతో పవన్ కళ్యాణ్ బిజీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వరుస సినిమాలతో బిజీగా కనిపిస్తున్నారు. షూటింగ్‌లను త్వరత్వరగా పూర్తి చేసి ఎన్నికలకు సమయం కేటాయించుకునేలా చూస్తున్నారు. ప్రస్తుతం చేతిలో ఏకంగా నాలుగు సినిమాలు ఉన్నాయి. అందులో హరిహర వీరమల్లు మూవీ షూటింగ్ గత రెండేళ్ళ నుంచి కొనసాగుతోంది. పాన్ ఇండియా మూవీ కావడం అలాగే హెవీ బడ్జెట్ ప్రాజెక్ట్ అవ్వడం వలన క్రిష్ పవన్ కళ్యాణ్ మూవీ సీక్వెన్స్ కోసం ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. సముద్రఖని దర్శకత్వంలో వినోదాయ సీతమ్ రీమేక్ షూటింగ్ కి పవన్ కళ్యాణ్ తన రోల్‌ను కంప్లీట్ చేసేశారు. ఇక హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ స్టార్ట్ చేసేశారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే కొన్ని ఫోటోలు బయటకొచ్చి వైరల్ అవుతున్నాయి. ఇక సుజిత్ దర్శకత్వంలో చేయబోయే ఓజీ ట్రయిల్ షూట్ ని స్టార్ట్ చేశారు. హైవేల్యూమ్ మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో తెరకెక్కనున్న సినిమా కావడంతో దానిపై భారీ అంచనాలు ఉన్నాయి. మేనెలలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. రావణాసుర ప్రమోషన్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో మూవీ చేసే ఛాన్స్ వచ్చిందని సుదీర్ వర్మ తెలిపారు. త్రివిక్రమ్ స్టోరీ లైన్ ఒకటి చెప్పారని దానిని రెడీ చేసే పనిలో ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ సినిమా ఇప్పుడే స్టార్ట్ అవుతుందని చెప్పలేనని కూడా క్లారిటీ ఇచ్చాడు. ఇప్పుడు ఈ మూవీకి సంబంధించి మరో ఇంటరెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ తో పాటు పంజా వైష్ణవ్ తేజ్ కూడా కీలక పాత్రలో కనిపిస్తాడంట. సితార ఎంటర్టైన్మెంట్స్ లేదా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ మూవీని నిర్మించే ఛాన్స్ ఉందంట. త్రివిక్రమ్ ఈ మూవీకి మాటలు స్క్రీన్ ప్లే అందిస్తారని టాక్. అయితే ఈ మూవీ వచ్చే ఏడాది ఎన్నికల తర్వాత స్టార్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తున్న మాట.

ఎంత పొలిటికల్ వర్క్ లో బిజీగా ఉన్నా ప్రస్తుతం కమిటైన సినిమాలన్నీ త్వరగా పూర్తి చేయాలనే ఆలోచన చేస్తున్నారు పవన్ కళ్యాణ్. పవన్ ప్రస్తుతం ఒక నెల హరీష్ శంకర్ సినిమాకు.. ఒక నెల సుజిత్ సినిమాకు ఇచ్చినట్టు తెలుస్తుంది. ఈ సినిమాల విషయంలో పవన్ ఎంతో వేగంగా షూటింగ్ పూర్తి చేయాలని ఫిక్స్ అయ్యారట. అదే కాదు చేస్తున్న సినిమాల అప్డేట్స్ ని కూడా ఫ్యాన్స్ కు వెంటనే అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారట. హరి హర వీరమల్లు సినిమా ఈ ఇయర్ ఎండింగ్ కు రిలీజ్ చేయాలని అనుకుంటుండగా వినోదయ సీతం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల అప్డేట్స్ ని కూడా త్వరలో ఇవ్వాలని చూస్తున్నారు. ముఖ్యంగా వినోదయ సీతం సినిమాకు సంబంధించిన టీజర్ రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. ఈ సినిమాలో పవన్ మరోసారి దేవుడుగా కనిపించనున్నారు. ఆల్రెడీ గోపాల గోపాల సినిమాలో పవన్ కళ్యాణ్ దేవుడు గా కనిపించి అలరించారు. అందులో వెంకటేష్ భక్తుడు కాగా ఇందులో సాయి ధరం తేజ్ భక్తుడి గా కనిపిస్తున్నారు. ఈ సినిమాతో పాటుగా సుజిత్ సినిమా ఓజీ కి సంబంధించిన క్రేజీ అప్డేట్ ఒకటి త్వరలోనే ఫ్యాన్స్ కు ఇస్తారని తెలుస్తుంది. డివివి దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమాను పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారట. హరి హర వీరమల్లు సినిమా కూడా పాన్ ఇండియా రిలీజ్ అంటున్నారు. మొత్తానికి మిగతా



స్టార్స్ లానే పవర్ స్టార్ కూడా పాన్ ఇండియా రిలీజ్ లు చేస్తున్నారు. నెక్స్ట్ ఎలక్షన్స్ లోగానే తను కమిటైన సినిమాలన్నీ పూర్తి చేసి రిలీజ్ కూడా చేయాలని చూస్తున్నారు పవన్ కళ్యాణ్.

# పిఎస్ 2 చిత్రం ఈసారైనా తెలుగువారికి దగ్గరవుతుందా?



పి.ఎస్ 1 లాస్ట్ ఇయర్ రిలీజ్ కాగా ఒక్క తమిళ్ లో తప్ప ఆ సినిమా మిగతా అన్ని చోట్ల ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఈ నేపథ్యంలో పి.ఎస్ 2 విషయంలో అలాంటిది రిపీట్ అవకూడదని ప్లాన్ చేశారు మణిరత్నం. తెలుగు ఆడియన్స్ కు సినిమా ఎక్కేలా స్పెషల్ ఎరేంజ్ మెంట్స్ చేస్తున్నారట. మణిరత్నం అండ్ టీం పి.ఎస్ 2లో కొన్ని సర్ ప్రైజ్ లు ప్లాన్ చేశారట. సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా స్పెషల్ ఎలివేషన్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పెట్టారట. ఈమధ్య కొన్ని సినిమాలకు ఈ ఎలివేషన్స్ బాగా వర్క్ అవుట్ అవుతున్నాయి. అందుకే మణిరత్నం కూడా అలాంటివి పి.ఎస్ 2 కోసం ఏర్పాటు చేస్తున్నారట. ఇక పి.ఎస్ 2 సినిమా తెలుగు వెర్షన్ మీద స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు టాక్. సినిమాకు ఈసారి డైలాగ్స్ విషయంలో కూడా చాలా జాగ్రత్త పడుతున్నారట. తెలుగు మార్కెట్ మీద మరింత దృష్టి పెట్టి ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. మరి ఇంత చేసినా పి.ఎస్ 2 కి తెలుగులో అనుకున్నంత క్రేజ్ వస్తుందా రాదా అన్నది చూడాలి.



# పుష్ప2 మించిపోతుందా?

పుష్ప 1 బ్లాక్ బస్టర్ హిట్ అయి దేశ వ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు పుష్ప 2 మూవీ షూటింగ్ కొనసాగుతూ ఉంది. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు కూడా భారీగానే ఉన్నాయి. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతూ ఉన్న ఈ చిత్రం టీజర్‌ను ఇటీవల విడుదల చేసారు. పుష్ప 2, పుష్ప 1 అంతకు మించి అనేలా సుకుమార్ రెడీ చేస్తున్నారు. ఈ మూవీతో ఏకంగా వెయ్యి కోట్లకి పైగా కలెక్షన్స్ రాబట్టాలని టార్గెట్ గా పెట్టుకున్నారు. పుష్ప 2తో ఆర్ఆర్ఆర్ కేజీఎఫ్ 2 సరసన చేరాలని బన్నీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ మూవీ నుంచి టీజర్‌తో పాటు ఒక పోస్టర్ ని కూడా రిలీజ్ చేశారు. కాళికాదేవి గెటప్ లో చేతిలో గన్ పట్టుకొని ఒక్క ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పుష్ప2 ఫస్ట్ లుక్ పోస్టర్ ని నార్త్ లో అన్ని ప్రముఖ పత్రికలలో ఫ్రంట్ పేజీ ప్రకటనగా వేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. పుష్ప టీమ్ మాత్రం సినిమాని వీలైనంత ఎక్కువగా మార్కెట్ లోకి పంపించడం కోసం ఇప్పటి నుంచే ప్రమోషన్ కోసం గట్టిగా ఖర్చు చేయడానికి డిసైడ్ అయినట్లుగా ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తుంది. ఇక కేజీఎఫ్ చాప్టర్ 1 బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో చాప్టర్ 2కి ఆటోమేటిక్ గా క్రేజ్ వచ్చింది. ఆ క్రేజ్ కారణంగా ప్రమోషన్ కోసం పెద్దగా ఖర్చు పెట్టకుండానే సినిమా మార్కెట్ లోకి వెళ్ళిపోయింది. అయితే పుష్ప 2 కోసం మాత్రం మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ ప్రతిసారి కూడా బజ్ క్రియేట్ అయ్యే విధంగా చేయడానికి ప్రమోషన్ కోసం భారీగా ఖర్చు పెట్టడానికి రెడీ అయినట్లు టాక్.

కాగా పుష్ప 2 పోస్టర్ లో అర్ధనారీశ్వర గెటప్ లో అల్లు అర్జున్ చేతిలో గన్ పట్టుకొని ఉ ఒడటం ఆసక్తికరంగా మారింది. కాళికాదేవి తరహాలో పవర్ ఫుల్ లుక్ లో ఈ గెటప్ ఉ ఒడటం తో ఒక్కసారిగా పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ పోస్టర్ లుక్ బ్యాక్ డ్రాప్ సినిమాలో తిరుపతి గంగమ్మ జాతర నేపథ్యంలో ఉంటుందంట. ఆ జాతరలో భారీ యాక్షన్ సీక్వెన్స్ ని సుకుమార్ డిజైన్ చేసారంట. సినిమాకి హైలైట్ గా నిలిచే ఆ సన్నివేశం గూస్ బాంబ్స్ తెప్పించే విధంగా ఉండబోతుంది అని ప్రచారం నడుస్తుంది. ఇక ఆ గెటప్ లో అల్లు అర్జున్ అర్ధనారీశ్వర రూపంలో నట విశ్వరూపం చూపిస్తాడని అభిమానులు కూడా ఆశిస్తూ ఉన్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న ఈ లుక్ సినిమాలో ఇక ఏ రేంజ్ లో ఉంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రాజమౌళితో ప్రభాస్ సినిమా వస్తోంది...



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో ఓ సినిమా రాబోతుంది. గతంలో బాహుబలి చిత్రంతో అద్భుతాలు సృష్టించిన ఈ కాంబో.. మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేసేందుకు సిద్ధం అయ్యారు. ఈ విషయాన్ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు బయట పెట్టారు. మహేష్ సినిమా తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేయబోయేది ప్రభాస్ నే అని అనిపిస్తోంది. ఎలాగో రాజమౌళి మహేష్ సినిమాను కంప్లీట్ చేయడానికి ఇంకా రెండేళ్లకు పైనే పడుతుంది. ఆ తర్వాత కథ కమామిషు కోసం ఇంకా కొన్ని నెలలు తీసుకుంటారు. ఈ గ్యాప్ లో ప్రభాస్ తన లైనప్ కంప్లీట్ చేసుకుంటాడని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే రాజమౌళి ప్రభాస్ కాంబోలో వచ్చిన బాహుబలి బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టి విపరీతమైన కలెక్షన్లను వసూలు చేయగా.. ఈసారి రాబోయే చిత్రం కూడా హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని అనుకుంటున్నారు. ఇటీవలే ప్రభాస్ తో సినిమా ఎప్పుడు అంటూ దిల్ రాజు ట్విట్టర్ లో ఓ ప్రశ్న ఎదురైంది. దీనిపై స్పందించిన దిల్ రాజు ప్రస్తుతం ఉన్న కమిట్ మెంట్లు అన్ని అయిపోయాక.. ప్రభాస్ తో సినిమా చేస్తానని చెప్పుకొచ్చారు. రాజమౌళి ప్రభాస్ కాంబో వేరే బేనర్ లో ఉండగా... దిల్ రాజు బేనర్ లో ప్రభాస్ సినిమా ఆ తర్వాత ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభాస్ చేతిలో ఇప్పటికే నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి. అవి పూర్తయ్యాకే దిల్ రాజు రాజమౌళి తో సెపరేట్ కాంబోలో సినిమా చేయ-బోతున్నారట.

కాగా హనుమాన్ జయంతి సందర్భంగా ఆదిపురుష్ చిత్రం నుండి హనుమాన్ స్పెషల్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో వెనుక రాముడు ఫేస్ ఉండి ముందు హనుమంతుడు ధ్యానం చేసుకుంటున్నారు.హనుమంతుడి పోస్టర్ ని షేర్ చేసి.. రాముడికి భక్తుడు, రామ కథకి ప్రాణం, జై పవన పుత్ర హనుమాన్ అని పోస్ట్ చేశారు. ఈ సినిమాలో హనుమంతుడిగా దేవ్‌దత్త నగే నటించాడు. దీంతో పాటే ఆదిపురుష్ సినిమా 16 జూన్ 2023 రిలీజ్ అవుతుందని మరోసారి కన్ఫర్మ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గ్లోబల్ స్టార్ ప్రభాస్ హీరోగా.. రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా ఆదిపురుష్. కృతిసనన్ సీత పాత్రలో.. సైఫ్ అలీఖాన్ రావణాసు-రుడిగా నటిస్తున్న ఈ సినిమాను దాదాపుగా 400 కోట్ల భారీ బడ్జెట్ తో బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ డైరెక్షన్ లో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. రాధేశ్యామ్ తరువాత సిల్వర్ స్క్రీన్ పై ప్రభాస్ ను చూడలేదు ఫ్యాన్స్. దాంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

PREMIUM VILLA PLOTS

Projects By

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*

# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC Urban
43 years of Delivering Excellence

12 block vibrant project

3 blocks handover in 2 months

7 blocks are handed over

2 blocks possession in 8 months

Premium towers Blocks 9&10 with 3380sft exclusive 4 BHK towers with CORNER 4 flats per floor with super luxury sit out

**3 BHK -** 1535 sft
**4 BHK -** 2630, 3380 sft

Very few units in few towers available

| | |
|---|---|
| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities |
| Excellent Lobbies Wide Corridors | Clubhouse with Amenities |
| Lush Greens | Spacious Floor Plans |



Low density and justified price is the Project USP
Budget range from 1.35 cr to 2.75 cr (3 & 4 BHK ONLY in the project)

## NCC Park Square

NEAR SWAMY THEATRE, GUNTUR

Only 3 premium units are left Ready to Move, in Premium Project in Guntur

READY TO MOVE-IN




Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**